శ్రీ కుమారాభ్యుదయము

విశ్వనాథ సత్యనారాయణ

శ్రీ కుమారాభ్యుదయము

DONATED TO
TTD CENTRAL LIBRARY

విశ్వనాథ సత్యనారాయణ

సర్వస్వామ్యములు
గ్రంథకర్తవి

ప్రథమ ముద్రణము
ప్రతులు ౧౦౦౦

మూల్యము
రు. ౧. ౦ ౧

దుర్ముఖి : వసంతము
1956

వరలక్ష్మి ప్రెస్, విజయవాడ - 2



శ్రీ తంగిరాల వీరరాఘవయ్య

జమీందారు : అంపాపురం చినలింగాల ఎస్టేట్సు ఎట్సెట్రా
జనరల్ సూపరింటెండెంట్ ఆఫ్ బ్రాంచస్ అండ్ ఏజన్సీస్.
నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

అంకితము

లేమ కృష్ణ కౌఁగిలింప వార్నిధి నెడ
మాయొ 'అవనిగడ్డ' నాయకమణి ?
దాని కాంతిచయము, తత్రత్య వేద వే
దాంగవిన్మహాద్విజాళి గాఁగ

ఇది వేదభూమి యిచ్చట
మొగలిచదువు దివ్వె వెలుగు ముడుగకయ పదిం
బది చమురు పోసినట్టిరు
పృదాకు పరివృఢసమాన వెలనాటి ద్విజుల్

అమృషావాదు లనుత్సితుల్ హుతభుగర్చాధీన ధీసర్వ్వు లు
త్రనుపాండిత్యులు సంప్రదాయమతు లద్దాశీలు రానంద వి
క్రము లాదేష్ట లనీచబుద్ధు లసమాక్రాంతుల్ మహోదారు లా
శ్రమబద్ధుల్ వెలనాటు లాంధ్రజనకాసారాంబుజాతాకృతుల్

'తంగిరాల' పేరి వంగసంబున సోమ
యాజి పౌండరీకయాజివితతి
యవనిగడ్డయందు నాది దీక్షితవాద
సంప్రదాయభృత్ప్రజాపతితతి

సూరిమౌళి సుబ్రహ్మణ్యసోమయాజి
మూలభూతుండుగాఁ దంగిరాల వంశ
కల్పవృక్ష మాగ్నిధ్రప్రకాండ మయ్యె
విస్ఫురద్ద్విజశ్రేణి తర్పితము గాఁగ

భార్గవుడు చ్యావనుం డాప్నవానుఁ డౌర
వుండు జామదగ్న్యుం డయి పొలిచి తంగి
రాలకులము పంచార్షేయ పరిధిత మగుచుఁ
గోటి కెక్కె శ్రీవత్సస గోత్ర మగుచు

వారిలోన రామబ్రహ్మ పౌండరీక
యాజి ప్రగ్రహాధృత మనోవాజి సవత ?
టాకనిర్మాత మధుమధురాంబుదాత
దాత యీ కృతినేత ముత్తాత తండ్రి

కలి ముదిరి వేదవిద్యపై గౌరవంబు
పోషణంబును దక్కువై పోయి కావ్య
జాని జనకుండు రామావధానిగారు
ప్ర[illegible]కుకత్తి రెండవవైపు పదును పెట్టె

ఇటు చెఱువులు త్రవ్వించెను
అటు చరువుల హవిస్సు వేల్చె స్వాధ్యాయ సదా
స్ఫుటవాణి జనము మెచ్చఁగఁ
బటువగు లౌకికము గూడఁ బరిపాలించెన్

ఆ మహాత్ము భార్య రామ సీతాదేవి
యాలు మగలు తర్పితాత్ము లగుచు
ముగురుసుతులఁ గనిరి మూఁడవపుత్త్రుఁడై
రమ్యకావ్యభర్త రాఘవయ్య

"జరయు మృతియు లేక చనునట్లు ప్రాజ్ఞుండు
ధనము విద్య గూర్పఁ దలఁపవలయు
ధర్మ మాచరింపఁ దగు మృత్యుచేఁ దల
పట్టి యీడ్వఁబడినవాఁడువోలె"

అన్న నన్నయ్యగారి వాక్యంబునకును
లక్ష్యభూతంబుగాఁగ నిలం జరించు
తంగిరాల కులాబ్ధి సుధాకిరణుఁడు
రమ్యగుణశాలి శ్రీ వీరరాఘవయ్య

మరియుఁ గొందఱు ముట్టిన మట్టి యాను
పైడి రాఘవు హస్తంబు పరుసవేది
బంధురాజికి నితడు సౌభాగ్యవేది
బ్రాహ్మణశ్రేణి కితఁడు ప్రపానివేది

ఆరామాద్రిక ధర్మ
ప్రారంభవిభాసి రాఘవయ్య త్రయీ వి
ద్యారక్షసేయుఁ దొలిమే
లూరఁగఁ గలి మొగము గుంగులో ముంచునటుల్

మధురహాసన గల్లాకృతి
విధుమతి వేదార్థనిధి వివేకనటద్రూ
పృథుగతి 'కుప్పా లక్ష్మా
వధాని' తత్స్వరశాల పరిపాలింపన్

ప్రకటమతి రాఘవ ల
క్ష్మీకామేశ్వరుల గర్భమేదిని సస్య
శ్రీకోమల మగుఁగావుత!
చేకొని తత్కీర్తి తెలుపుసేయుత దిశలన్

ఓం.

శ్రీ వల్లీదేవసేనావిజయము

పన్నిద్దరైనట్టి భాస్కరుల్ పొడిచిరో
యనఁ గాంతు లుమిసెడు కనులవాఁడు
కూయగా నిక్కిన కుక్కుటస్వామినా
గద్దించు ఫాలభాగంబువాఁడు
శక్తి యింకెక్కడ సమకూడు నన్నట్టు
లమరిన బాహుదండములవాఁడు
కాలిపిక్కల వెండ్రుకలు నెమ్మికన్నుల
జిలుగు జాగాజిగుల్ చిమ్మువాఁడు

అతని తేజమ్మె యర్థమైనట్లు వాని
వంకఁ గాంచిన శౌర్యశబ్దము స్ఫురించు
నట్టి యొక్క కుమారుఁ డిందాప్రసథము
చిత్రమగు సావడిఁ బచారు చేయుచుండి

తనుఁ బిలిపించి యింద్రుఁడును దారకదైత్యునినుండి యెల్ల పృ
థ్వివి గెలువంగ నా పనిసబెట్టెను వేలుపుసేన యొక్క దా
రిని జనకుండేఁ దన్నును వరించెఁ జమూపతి నిట్టి క్షణమె
స నిముసమందు నాయన మనస్సు మనస్సున లేకయుండఁగా

వానకాల మన్న భ్రాంతి సందీపించె
నిందుమేడ నరిగె నింతలోన
సల గవాక్షమందు నరిసె నొక్కలతాంగి
తన్నుఁ గాంచుచుండఁ గన్ను లుంచి

తానుగూడఁ గన్నుఁ దరలింపకయ చూడ
నామె మొఱఁగి చనియె నచటనుండి
యంత నా గవాక్షమంత శూన్యం బయ్యె
నతని యెడఁద శూన్య మయినయంత

ఇంతలో నిద్రఁ దరుచెంచి యేమి స్వామి
యనిన నేను స్వామీ యనె నా కుమారుఁ
డతనిమూర్ఛాసమానమైనయట్టి స్థితికి
మఘవుఁ డాందోళనం జెంది మనసునందు

దిగ్గున నెవ్వరేఁ జలము తెండని పిల్చెను వేల్పుఱేడు నా
దగ్గర నున్న యా మెఱుపు తా జలకుండిక తెచ్చి నిల్వఁగా
సిగ్గున దాగుచున్ గనులచెంతలఁ గాంచెద రొక్కరొక్కరున్
నిగ్గ[illegible]ండి యొ[illegible] దప్పు[illegible]ండిన యట్టు లెంచుచున్

వినయము నేత గాత్రి నటం బెట్టి వశానమయాన యేగ గ
న్నన మన సుగ్గ బట్టిన కుమారుఁడు నేమి యెఱుంగనట్లుగాఁ
గనులను నీరు మద్దుకొని కన్నుల తెల్విగ నేవా విచ్చిపో
యిన సోయట్లుగా నభినయించుచుఁ జేసెఁ జమూప్రసంగముల్

సానడిగో లేని స్వామికై మూర్త గ
వాకుంబునందు సిరీష సలుపు
కనకపాత్రికతోడఁ గైకొని జల మూర
యు జోవుఁ జానకు గడపరాఁక
కడఁగి యుద్ధప్రసంగములు పలుకు శుకీ
వ్యాసనములు నిద్ధ నాలకించు
వినయాన నునుసుడి వెడలెడు గతివశా
సము వైఖరీ మంథరముగ నడచు

పగటనే కోడికూసినపగిది ప్రిక్క
మీఁదినుండి హఠాత్తుగా మేలుకొనును
తన చమూపునెన్ని యుద్ధ గ్రంథంబు మొదటి
దాపుటంబుఁ జూపు దయెంత సేపటికిని

ఇట్లు నుండికూడఁ బ్రభు వింటికి వచ్చినవేళఁ జావడిం
బట్టు స్వామి యే పనియుఁ బట్టక వచ్చుచు నుండె నైమనా
ళిట్లుః సాగఁగా నెడంద నిద్దురను నిలుపంగ లేక నా
డెట్లైనైన కోర్కె నెలయించఁగ సాధ్యము కాక యొక్కటన్

కౌగిలించినంతగా నెట్టయెదురుగాఁ
కలసికొనిరి లోనిగడపమీఁద
కౌగిలించునట్లు కరములు నెత్తిరి
వినయభావమునను వెనుకఁబడిరి

స్వామి యడిగెను నీదు పే రేమి యంచుఁ
జెలియ చెప్పెను మఱి దేవసేన యంచు
ఇద్దఱును నవ్వినంతలో నెన్నినాళ్ళ
దైనదో యొక్క పరిచయ మవతరించె

ఇరువురు సాధునాగరకవృత్తులు కోర్కెప్రసక్తి తేక సం
గరమును నందులో మఘవుకార్యము తారకు గెల్చు నీతిలోఁ
దెరువులు ముచ్చటించుచు నతిప్రమదాకృతి ప్రొద్దుపోయి యం
బరమునఁ జందమామ కనుపట్టిన నట్టులె మాటలాడుచున్

ప్రొద్దుపోయి వేలుపుల ఱేడు వచ్చిన
యపుడు నట్లె మాటలాడుచుండ
వారి యింతయైన పరిచయం బంతలో
నెట్టులయ్యో మఘవుఁ డెఱుఁగలేదు

చదు విద్దఱకును జుట్ట
మ్మది యెఱిఁగిన యంతలోన నాప్తత కలుగున్
హృదయములు మున్నె విద్యా
సదనంబునఁ గలసియున్న సగపాలు గానన్

మరునాడు కలసికొనఁగా
నిరువురు విడిపోయి రిద్దఱ యేమి విఘట రా
తిరి తెలవారుట తప్పని
సరిగాఁ దెలవారె సురల స్వామియు వచ్చెన్

స్వామిదెస నామెయొక పరిచర్య చేయు
నామెదెస స్వామి యొక్క స్వామ్యమ్ము నెఱపు
పైకి నెయ్యమ్ము లోపలి భావ మేమొ
పొంగక జగదంతర్యామిపోలె నుండు

పోవ నిష్టము లేకయుఁ బోవఁ దప్ప
కొక దినంబున స్వామియు నూరి కేగ
నాల్గుదినములు మసలునైనదియు నచట
నంత పని చేయుటకు మనసాడకుండ

ఇచ్చట దేవసేన ప్రభు వేగిన సంగతియే యెఱుంగకన్
వచ్చునటంచుఁ జూచి మఱి వచ్చుట కన్పడ కెంతవేళకున్
గ్రచ్చఱఁ దాను రానియెడ రా నని చెప్పుట యేమి తప్పు నా
మచ్చరికించి రేపటికి మత్సరముల్ విడి యేమి తోచకన్

తనలోన మాకందతరుకిసాలయ మేలో
యురక కోపించునం చూహ సేయు
దూరానఁ గోకిల వైరానఁ గవ్వించు
ప్రతిరాగ [illegible] పొసర్చి

చలువ జాబిల్లి వెన్నెల [illegible] నిల్వ
ద్రాక్షకో లేనట్లు [illegible]
అది యెన్న దనకోసయుది [illegible] చూచెలా
నిలము కవోష్ణము సలపు [illegible]

ఏదో గ్రంథమున్న [illegible] గొటనును
దానిపై సుం కో [illegible] నేక
కోడికూయుట విన్న [illegible]
తెలిసికొని నా [illegible] దేవసేన

ఒడలు పులకరింప [illegible]
బతని గూర్చిన యూహ [illegible] వెలిసి
ఎవ్వరో యడిగిన నేదియో [illegible] చె
ప్పగవచ్చు స్వామియ [illegible] నాపి
నెమిలించుచీరి యుంచి [illegible] దాని
వదలక తాల్చి [illegible]
ఊఱక [illegible] గీయుచుండి [illegible] ఖ్య
కృతసహస్రంబుగా [illegible]

అనుగనాథుని దనసేవకాళి స్వామి
యంచు నాటిన హృదయంబునందు సురిసి
తెలియరాకట్టి బాధగా దేవసేన
నాలుగుదినాలు నాల్గుయుగాలుగాగ

ఐదవనాఁడు ప్రాంగణమునందుఁగ నా నిలుచున్నయట్లు చం
ద్రోదయవేళదాఁక నిలుచుండి సురేంద్రుఁడు వీట లేకపో
గాఁ దనుఁ బల్కరించుకొనఁగాని భయంపడియుండ సేవకుల్
సూనులవోలె గ్రుచ్చుకొనుచున్ వెలివెన్నెల ప్రసక్కఁ జేయఁగా

కనులు తెఱచియుండెఁ గాని వచ్చెమునట్టి
మనిసి నెఱుఁగు తెల్వి తనకు లేక
అంత స్వామి వచ్చె సఖులతోఁ బ్రాణ
మున్నవాఁడు తూలుచున్నవాఁడు

వచ్చి దేవసేనప్రక్క కూర్చుండెను
తనువు తనువు నానుకొను విధాన
వెచ్చనైనయట్టి వేసంగివెన్నెల
సన్న సన్నగాఁగఁ జల్లనయ్యె

చెక్కిలి చెక్కిలి నాని
యొక్కరి బుజమునందు వ్రాలి యొకరు కరములన్
నొక్కుచు భుజముల మనసుల
సుక్కి తన మెల్లమాన్చి సొక్కిరి తుదకున్

స్నేహము చిత్రమైనయది చిత్తము లెంతటి దగ్గరైననున్
దే[illegible]ము లంత దగ్గరకు దెచ్చుట కింకొకవేళ కావలెన్
[illegible] మాఁ బెఱల సజ్జనులం దెడఁబాటు కాక స
[illegible] చిత్తముల యూపుట దగ్గరసేయు మేనులన్

శ్రద్ధగా నీతిశాస్త్రగ్రంథ మొక్కండు
స్వామియుఁ గూర్చుండి చదువుచుండ
అతని బుజంబుపై నానిచి చిబుకంబు
దేవసేనయు దానిఁ జూచుచుండె
స్వామి వామకరంబు పైకెత్తి హాయను
మెడకును దగిలించె మెల్లగాఁగ
ఆ సమయంబున నరుదెంచె నింద్రుండు
నింద్రుని రాక వా రెఱుఁగలేదు

అమరనాథుండు నిస్తబ్ధుఁడై కొంతి
యంతలోఁ జిఱునవ్వ నచటఁ జేడి
వెనుతిరిగి సద్దుసేయక వెడలఁబోయె
భయముచే నట్లు నిట్లు సేవకులు తొలఁగ

ఒక్కదినంబున స్వామియు
నక్కలికిం గాంచి నీకు నమృశెద్రు శాంతా
చిక్క యహాల్యాజారులు
నెక్కడి జనకులు వచింపవే యని యడుగన్

తమ రేమొ వేదమూర్తులు
నమరేశ్వరు నట్టు లనుట యది మీకె తగున్
తమరిని సేనాపతిగా
నంచు మరి యందుకేగదా శివమూర్తీ!

తనర నరిష్టనేమి యను దానవనేతకు రెండుకన్నులై
తనయులు గల్గి రిద్దఱు మృతామృతబుద్ధులు దైత్యసేన కో
పన, దను నీతిశాస్త్రమునఁ బండితురాలయి దేవసేనతో
ననయము మచ్చరించుఁ గలితామరనీతిమతిప్రగల్భతో

కడువడిఁ జాపముల్ కలిపికట్టిగఁ గట్టినయట్టివాఁడు దై
త్యుఁడొకఁడు కేశినామకుఁడు దుష్టసురారి నయప్రచార లు
బ్ధుఁడు మఱి దేవసేనపయిఁ బూనిన మత్సరభావ మొప్ప న
ప్పుడఁతుక కెట్టులైనఁ బరిభావముసేయఁగ నెంచు నిచ్చలున్

జనకుఁ డరిష్టనేమి దితిజప్రభునీతిని దోషసంచయం
బును వచియించు నయ్యఖిలమున్ దనకూఁతురు దేవసేన నే
ర్పిన దని వ్యాఖ్యసేయుదురు వేదురుపొందిన సర్వదైత్యు లం
తన మఱి దేవసేన యన దానవజాతికి గుండెమంటయై

వ్రాలి యొ దేని దుష్టమగు రాక్షసనీతిని జూపు గూఢమా
వేళను దేవసేన గొని పెట్టుచు నుందురు కారలోన న
య్యాలరిచేఁతలోని దగు నర్థము స్పష్టముచేయు నంచు నీ
లీలను సేనఁ దట్టుకొనలేక యొటో వధియింప నెంచుచున్

అమరశ్రేణిని దానవావళికి నాహారంబుగా సృష్టి చే
సె మరిం దైవ మటంచు వారి దసలౌసిద్ధాంత మామాట స
త్యముగాఁ గొందఱు దేవతల్ నడువ నా దైతేయసంతాన మ
క్రమమార్గంబునఁ బట్టి బిట్టు మితిమీఱన్ నేను దుఃఖించితిన్

విష్ణువే రాముఁడో యయి పృథ్విఁబుట్టి
సర్వరాక్షససంతతి సంహరించు
నసురు లందఱు చావనియట్లు నేను
క్రొత్త యొకనీతి కల్పించికొంటి నడఁద

సర్వసృష్టియందు సతిపైన సంతతి
పైనఁ బ్రేమ లేనివారు లేరు
ప్రేమ యెచటఁ గలదు హృదయంబునం దుండె
త్రవ్వి తీయఁదగినదానియందు

దయ ప్రేమయొక్క రూపము
దయ పుట్టఁగ జాలదవ్వ త్రవ్వఁగవలయుఁ
దయ పుట్టె నేను రాక్షస
చయమైనను వేల్పు లగుట సమకూడుఁగదా

శతధృతిఁగూర్చి నేఁ దపముసల్పితి నన్నును గొంచుఁబోయి దే
వతలను నొక్కసూరునకు భార్యను జేయు మటంచు నాతఁ డి
చ్చితి ననేఁ గేశి నా తపముసేఁత నెఱింగి య దేమొ కీడు కో
రితి నని నేను వారికి దరిద్రుడు నన్ను హరింప నెంచుచుఁ

నన్ను నిద్రపోవుచున్నట్టి దానిని
నెత్తుకొంచు మింట నెగిరిపోవ
మింటియందు నాకు మెలఁకువవచ్చి నే
నరచుచుంటి భయమునంది బిట్టు

కాశికిం బోయి యచట విశ్వేశుసేవ
జరిపి మింటను వచ్చెడు హారిహాయుండు
నఱపులన్ విని వచ్చి వజ్రాయుధమున
చండవేగుని కేశిని సంహరించె

నన్నుఁ గూర్చి మున్నె విన్నాడు నే నని
తెలిసి సంతసించి తెచ్చినాడు
ఆతనికిని నేను కూఁతుర నైతిని
నాటనుండి స్వామి నేటివరకు

నేటినుండి యింక నీ వేమి యౌదువో
చెప్పు మన్న దేవసేన నవ్వెఁ
గాని తండ్రి యీయఁగావలెఁగద తాన
యనిన స్వామి తాన యడుగ ననియె

ఒకపని చేసిపెట్టి ధర నొక్కని కోరినఁ గోరవచ్చుఁ దా
రకుని జయించి పోయి యమరప్రభు నే నిఁక దేవసేనఁ బొం
దక బ్రదుకంగలే ననినఁ దా నమరేశ్వరుఁ డీయవచ్చు నా
రక చని యిమ్మంటచదుగరా దడుగంజుమి నే సురేశ్వరున్

మా యింటికి రా! పోదము
మా యమ్మను జూతుగాని మా యమ్మ యనన్
మా యమ్మ యనంగా నీ
వే యెఱిగెదు నేను చెప్ప నేలే సేనా!

అనిన నిట్లను నవ్వుచు నంబుజాక్షి
అత్తగా రేమొ పరమదయాసముద్రు
రాలె మీ నాన్నగారికి వ్రాలి ముక్కు
పైన నుండున టంద్రు కోపంబు స్వామి!

భ్రూములినఁబుగాఁగఁ బెడమోముగ నిశ్చలదృష్టిరేఖగా
స్వామియుఁ గూరుచున్న నవవారిజలోచన యేగి స్వామి బా
హామృదుదండముం గరమునం దెమలించి యిదంతకోపమే
నా మఱి నవ్వుటాల కనినం సిగబారెడు చేసికొందురా?

మఱియు స్వామియుఁ గోపంబు మానకున్న
దండ్రి యనుమతి వలదు పద చనుదెంతు
ననిన స్వామియు లేచె, వెంటనె లతాంగి
యతనిబడి యేగె విడిచీరయైన లేక

ఊరితుదిదాఁక జని పొలిమేర దాఁటి
కమ్మని పొలాలనడుమగాఁ గాలిబాట
వెడలుచుండిరి మును స్వామి వెనుక సేన
బాటవెంబడి నొకమాట పలుకు లేక

ఎచటనుండియో వచ్చెడు నింతలోన
నెట్టయెదురుగ నమరలోకేశ్వరుండు
నాయనంగాంచి కళవళ మంద స్వామి
కారణ మెఱుంగ దేవయ్యె సౌరపతియు

ఇరువురివంకఁ గన్గొనఁగ నిర్వురు పల్కరు కొంతవేళకున్
హరిహాయుపాదయుగ్మమునయందున వ్రాలెను దేవసేన యా
హారికిసి నవ్వు డర్థమయి యాస్యమునం జిఱునవ్వుతోడఁ దాం
దరపడి రిద్దఱున్ సరి పదం దని ముందున కేగి వెన్కకున్

మరలి యిటు లనె శూరపద్మాసురున్ వ
ధించితివి స్వామి! నీ కిచ్చి దేవసేన
పెండ్లి సేయంగ నెంచితి వెడలి బ్రహ్మ
తోడ ఏచియించి వచ్చుచున్నాడ ననుచు

ధృతి నారగ్వధబాలపత్రికసితశ్రీ పొల్చు చిర్నవ్వులన్
బృతనాసాహుఁడు వెళ్ళిపోవఁగ భుజావేల్లల్లతా తన్వియై
శితికంఠప్రియనూను డేగె దెసలన్ క్షేత్రంబులం గం కె ల
చ్యుతుఁడై కోయుచు నూచబియ్యమునుదించుం బాటలం బాడుచున్

ఇది సేనాసమీకరణ మను
ప్ర థ మా న న ము

ఓం.

శ్రీ వల్లీదేవసేనావిజయము

ఉడుకఁగఁ బెట్టునో ప్రాయి నహా యొకగిద్దెడుబియ్యమైన బిం
దెఁడు జలమైనఁ దేఁగలుగునే యిది యే దొర కన్నకూఁతురో
లొడ్డితెఁగు లేదు చూడఁగఁ దలోదరి పాదలిమూఁకలోపలం
జెడితివి కాపురానికి హానిసీయసి నచ్చటఁ దెచ్చినావురా!

పడినపాటులు పడని దేవతలుగాని
తారకాసుర సాగరోత్తరణకరణ
నావ నీ వౌదు వంచు నున్నారు నీవు
చెలఁగి యిందుపగంజఁ దెచ్చితివి పోయి

పుడిసిలించినవాఁడు విడిసి పట్టు మని సా
గరవారి పెఱతరంగముల గములు
దుసికిలించినవాఁడు తూఁగి తూఁగించి మం
దాకినిఁ జలిపర్వతంబు గూడు

ముదలకించినవాఁడు పొదరు కన్బొమల నీ
లిమచేఁ బ్రభాతనాళీకజన్ము
నురవడించినవాఁడు బిరుసుగడ్డైన మం
చుంగొండలో బీట్లు చూపునట్లు

ఎవ్వఁడో యొక్క తేజోమహీయు కూఁతుఁ
దెచ్చియుండిన దైత్యు సాధింపవచ్చు
వేల్పు లనుకొన్నయట్టిది వేఱు నీవు
చేసినట్టిది వేరోయి చిట్టితండ్రి

అతితరభీతి నందితిసుమా నెల తక్కువబిడ్డ వంచుఁ బా
పతిమిరలుప్తమై బ్రతికి బట్టనుగట్టితి వంచు సంతసిం
చితి నొక గొప్పయింటిదగు చేడియఁ గన్గొని పెండ్లిచేయ నెం
చితి నిటు తల్లికిం దెలియఁజేయకపోయితి తెచ్చి తీయమన్

నాయనా! నీవు నెన్నిగండాలు గడచి
బయటఁబడినావో తలఁపునఁ బారి నేని
శాంతమై యుండి నా యొడల్ జలదరించు
నీశ్వరకటాక్ష మున్నది యింతవరకు

ఇది నా భాగ్యము చూచెదన్ జిఱుతతండ్రీ! ఆయొడల్ తా నెఱుం
గదు నీ పుట్టినవేళ నీ జనని పైగాఁ గొంప విప్పంటుకొ
న్నది తండ్రీ! యది చాల దన్నటుల పైనన్ బొంగి భాగీరథీ
నది యిల్లంతయు నీటిలో మునిఁగి నానాబాధలై యుండఁగన్

ఆ వరదలోన నెచ్చట
నీవో నా తండ్రి యెచట నేనో తెలియం
గా వీలులేద చివరకు
నీ వగుపించితివి కొన్ని నెలలకు నాకున్

వరదలోఁ గొట్టుకొనిపోయి వరద తీయ
నొడ్డునను తెల్లుఁగోఁటలో నొండులోనఁ
జిక్కి కడు పుబ్బనేడ్చెడు చిట్టితండ్రి
నిన్నుఁ గని జాలి యేరికి నెగడకుండు.

పతులకు భీతలై పొరుగుపల్లియ బ్రాహ్మణకాంత లల్లదొం
గతనముగాఁగఁ జన్గుచుఁగాఁ దెలిచిక్కని తెల్లుపూల సం
గతిఁ జిఱుమొత్తపొత్తులఁ బగళ్ళను రేలను సాగిపోవఁగా
బ్రతికితి నీవు నాదయిన భాగ్యము మంచిది రయ్య యింతకున్

అఱుగురు చంద్రు లుదయించినట్టులైన
నీ మొగము చూచి చల్లనై నెగడెఁ గనులు
పసుపుఁగోటలో నంకురంబులవిధాన
తనుకు నా మేను పులకరించినది తండ్రి!

అనుచున కోడలిం గని హిమాచలకన్యక మల్లెపూల కొం
దనుకుల మేలిపల్వరుసదాన! సరాసరి తూరుపోత కొ
గ్గిన తెలిమొక్కజొన్న చిటుగింజలవోలికఁ జూచె దేల ర
మ్మని తన చేరువందిగిచి యా సుదతీచిబుకంబు నెత్తుచున్

ననుసిగ్గు బెళుకుకన్నుల
నినిచెదు నావంకఁ గనుము నీలాంబుజలో
చన యీ నా బంగరు తం
డ్రిని జెట్టంబట్టి తిది యదృష్టము తల్లీ!

పేదసంసార మైనను పిల్ల! మాది
పరువు మర్యాదలకును లోపంబు లేదు
ఇచట నాయన లేకుండ నే పనియును
మసల దంతటివారు మీ మామగారు

సెనగబద్దంత లేనెలజిగి నొసంట
సిగ్గునవ్వులు చెక్కిళ్ళఁ జెరువు రేక
మనసుతో సదానించి చూచినను గాని
నీదు నందమ్ము తెలియదే సభ్రమతహాసన!

నునుపులు తీకువెల్గులఁ గనుల్ చెదరించును నిల్వనీయ దా
ర్పిన నడమంతరంపుసిరి చిక్కనగుండియ చిక్కఁబట్ట నూ
కొను పడుచోటనే వెదకికోవలె సీలువురాల! నాదు బి
డ్డను సుఖపెట్టు మమ్మ యకటా వికటంబుల సంచరింపకే

చెడ్డసురాలికోసమయి జీతము బత్తెము లేని కొల్వు నా
బిడ్డది కాలిబంట్లయిన వేల్పులపై దుముదారుగాని యే
ర్పడ్డ సురారిమూకలను బారఁగఁదోలెడువేళఁ గాక నా
బిడ్డ మనస్సులోపలను వేమఱు త్రఁవ్వుకొనకే మనస్వినై.

తెలియునో నీకుఁ దెలియదో జలరుహాక్షి
నా కొడుకు గొప్పకవిసుమీ నా యనుంగ!
ఊటకె నెప్పుడు నూహించుచుండు నెదియొ
కూర్మి నీపయి లే దనుకోకు మమ్మ

ప్రకృతి విచిత్రమైనయది బాలిక! పేదతనంబు మాకు స
చ్చిక యయినట్టిదా దినుసు చేడియ మా కులమింటికోడలై
యొకతుక వచ్చెనేని యదియుఁ సిరితీపుల కంగలార్చుపో
లికయును మాకుఁ దగ్గటుల లేనిది యాటకు సంతసింతుమే

వినయము నేర్పునోజ్జసుమి పేదతనం బది గుండెలోన నే
జనుడు జగంబుబాధలకు జాలయి నీరయి పోవు వానియా
త్మను రససిద్ధి మార్గమునఁ దార్చెడు నిచ్చిన దానిచేతఁ దూ
లిన జను లెవ్వరుఁ రసఁ జలింపరు వేరసమార్గమందునఁ

పొండమ్మ సుఖంపడు మని
పండిన ముత్తైదు వత్త పంపిన సిగ్గుల్
పండిన చేనగు కోడలు
నొందు విఱుఁగు నదివిధాన నొఁగిఁ డేరి చనెఁ

అమ్మ యే మన్న దన్నట్టు లాత్మభర్త
సెజ్జపైఁ బండుకొని దేవసేనఁ గాంచె
ఆమె సిగ్గులచిఱునవ్వులందుఁ దోఁచెఁ
బుట్టిని ల్వ్రీడ నగు భీతి పోయినట్లు

చిఱురేల చివురాకుచివరి జగాజిగుల్
గిలకొట్టు లేఁతచెక్కిళ్లమీఁద
తమిరసాలకిసాలయము చిట్టచివరలు
దమియించు లోచనాంతములమీఁద
హారినీలశకల భాసురరమాసుషమా స
ఖంబులౌ వక్రాలకములమీఁద
సొబగారు పుట్టుమచ్చబెడంగు జిగిపొంగు
కమ్మని నునుచిబుకంబుమీఁద

సాగువేఁబోకజిగుల బుజాలమీఁద
ఓలి నులిసెడు నవకంకణాలమీఁద
నిఱుదెసల మేనిపుల్కల నెసఁగుచుండ
కమ్మసిగ్గులు ముద్దులు కలిసిపోయె

గోరువెచ్చన సుధాపూరకపోలమ్ము
పతి తీసికొను ఓమ్ముపైన నాన్చ
మృదుకంపన స్వేదపదకరంబుల స్వామి
చిబుకంబు చిఱుతదోసింట నూను
చిఱుభీతియవు వెనుక తెరకాంతి విరఁజిమ్మ
వలపుచే భర్తకన్నులను గాంచు
పతిమనస్సునఁ గష్టపడినట్లు గ్రహియించి
బతిమాలుగతి తలవంచి నవ్వు

జలరుహాయతాక్షి తొలిసంగమము వేళ
చిన్నిస్వామి సుఖము చేడికొనియె
వలపు సిగ్గు భయము కలిసి ముప్పేటగా
పేనినట్టి కోర్కి పేర్మిఁ జేసి

సిగ్గును భయమును జంటగ
మొగ్గిన యవి భయము విచ్చిపోయిన నైనన్
సిగ్గును చెదరక యున్నది
సిగ్గునకే సిగ్గు కలదు సీమంతినులన్

సొలయునుగాని తాఁ గనిన సౌఖ్య ప్రకాశముకాక యుండ సి
గ్గు లొలుకు నాననంబు పెడకున్ మలయించుక భర్తబొమ్మపైఁ
దల యిడుఁ బెన్నిటిన్ నయనతామరసంబులఁ జూడఁబోవ దా
వలఁ జిబుకంబు నొత్తు పతిపాణినవాంగుళిఁ బంట నొక్కుచున్

తనయొడ లేమొ తీవ యని తాఁ బతి యాడిన వాని కోర్కి చుం
బనబరమార్థమైన తనమై సుమవల్లరి యంచు స్వామి చె
ప్పినఁ దన మేన్సుధాసరసివీచిక యంచును భర్త యాడుచుం
డిన ననుభూతికిం దెలిసె నిక్కము లంచును భర్తృవాక్యముల్

చెలువుగ భర్తపాదములచేతఁ గరంబులచేత మేనిచే
సలలితచుంబనార్ద్రముఖసారసపంక్తులచేత వాని యు
జ్జ్వలపరిణాహ మంజుతరవక్షముచేతను జొచ్చుకొన్న య
వ్వెలదుక మేను కప్పఁబడి వే అగురూపమె లేసియట్టులై

తనమొగము రెండుచేతులఁ దాల్చి భర్త
వాల్చనీయక బిగువుగాఁ బట్టినంత
గజబిజి విలోచనంబుల కాంతు లొప్ప
తెచ్చికొని నవ్వు బిగువుగా దేవసేన

తనపదముఁ బతిం దగులఁగాఁ దొలఁగింప లతాంగి స్వామి వెం
టనె నలినాక్షి పాదనలినంబులు చేతుల నూని గట్టిగాఁ
దన యొడలందుఁ జేర్చికొని తాఁ దొలఁగింపగ నీయకున్న బీ
తున నది యొక్క పేరిమగుటుతో యని మిన్నకయుండెనామెయుఁ

పెంపుడుతండ్రికూడ, గనిపించని యిచ్చట నత్తవారి పా
లింపులలో మెలంగనువలెన్ బతి కూరిమి నిల్చునట్లు సె
ల్లింపవలెన్ మనోహరుని లీల లటంచునె కాక యొక్క సౌ
ఖ్యంపుఁ బ్రవాహవీచికలయందున నామెకుఁ దోఁచ దేమియుఁ

పతికి నిద్దురవచ్చెడుపగిది లేదు
నెలఁత తనకన్నుముందర నిదురపోవ
నాతఁ డే మనుకొనునో యటంచు నెంచు
నెలఁత సొలసినకనులపై నిదురవచ్చె

స్వామిసుఖంబునుం జెఱుపఁజాలక వాహనమైన కుక్కుట
స్వామియు యామినీపరవశంబుగఁ గూయక యూరకుండినన్
శ్రీమతి దేవసేన యెదఁజెందినదా నలవాటుచేత ని
ద్రాలీనత్వముఁ వదలె దాపయి వచ్చిన వేఁగుఁబోకకున్.

స్నానముం చేసి శుభ్రవస్త్రంబు తాల్చి
ముంగిటఁ జిత్రచిత్రముల్ రంగవల్లి
కలను దీర్చెడి కోడలిఁ గాంచి యత్త
యింతిచేఁ బరిచర్య చేయించుకొనియె

ఇది సేనాగ్రహణ మను
ద్వితీయాననము

ఓం.

శ్రీ వల్లీ దేవ సేనా విజయము

అచ్చపు జంటితేనపెఱ యంబుజకాంతదృక్కాంత క్రొత్తగా
వచ్చినకోడ లార్ద్రతరభావనిధానము శాంతభావ సం
పచ్చతురాస్యసుందరి కృపారస సాధుసుధాంబువాపి యం
చెచ్చట దేవసేన నుతులే వినిపించెను వారి కచ్చటన్

ఒకనాడు సప్తమాతృక
లు కోడలింజూడ మనసులోగోరి రా బో
రుకలుగఁ గైలాసాచల
నికటగ్రామముల సాధువిస్వానములై

తల్లీ! యెప్పుడు దేవసేన తనసద్మంబందుఁ గన్పించ దే
పల్లీలౌకికజీవనంబు సవరింపంబోవునో యే మహా
పల్లీనంబగు పేదకాపురము సంబాళింపఁగాఁ బోవునో
యిల్లంచున్నద టన్నపే రతివ యెట్లుండన్ గృప సారమై

తల్లులు తెల్లఁబోయి ముఖతామరసంబులఁ గాంతిమాలఁగా
కల్లరి సౌఖ్యమా సుతునికాపుర మే మయిపోవు నంచు లోఁ
దల్లడ మందుచుండియును దా నది పైకిని దోఁచరాని హా
సోల్లసనంబునన్ నిజతనూభవుఁ జూతు మటంచుఁ బోవుచున్

ప్రాణిధర్మంబైనఁ బాటింప దీ జాతి
యని ముక్కుపై వ్రేళ్ల నదుమువారు
ఈ దానవులబాధ యీదేశమున కెప్డు
పోవునో యని వగపొందువారు
అన్నన్న! పురుగులకన్నఁ గనాకష్ట
మైతిమే యని దుఃఖమందువారు
ఆలించువారును బాలించువారును
లేరాయె నని మూదలించువారు

నై జనంబులు గుమిగూడి యంగలార్చు
చున్న యొకచోట మాతృకల్ చన్నచోట
కారణంబుఁ విచారింపగాఁ జనంబు
లిట్లు చెప్పిరి కన్నుల నెఱ్ఱసెఱల

తారకాసురపతి యధికారి యొకండు
తులువ పాలించు ని ప్రాంతముల నతండు
వాని యధికారగర్వంబు వాని మదము
వానికే యవి తేలియుంగవలయు నమ్మ

హాయములు పూన్చినట్టిదియు నావిరిచే నడపించునట్టిదిన్
రయ మది యింత యంచు ననరానిది యంత్రపు బండి తెచ్చి వి
స్మయ మొదవించు కోసమయి మా చిఱుపల్లియ వీథిఁ దోలె ని
ర్భయముగఁ దానఁ గ్రిందఁబడి ప్రాణము వాసిరి కొంద ఱిచ్చటన్

అందులోఁ గొనయూపిరి యాడుచుండె
నిద్దఱికి దేవసేన తా నేగుదెంచుఁ
గాచి రక్షించు నని నమ్మకంబు వారి
కిట్టు లున్నది వేల్పుల యీ ధరిత్రి

అనినన్ మాతృకలున్ గృపాగుణముచే నాందోళనం జెంది వా
రిని గాన్పించు ఘటన్నఁ దోఁకొనుచు వారిం జేర్ప వార్యాచి మ
న్పినదే యంచును దేవసేన జననీ శీఘ్రంబ యీ బాధ మా
న్పినదే మందని సేనకా దని పరిక్షీణాసుతం బొందఁగన్

కడచిన ప్రాణముల్ నిలుపఁగల్గు మహాత్త్వముగూడ నున్న దా
పడతుక కంచు వారడుగఁ బల్లియవాఁలు దేవసేన మా
చెడి పరిశీర్ణమై చనిన జీవనముల్ మఱి నిల్పఁ బెట్టె మా
పడిన పరిశ్రమంబు ఫలవంతము చేసెడు తల్లియం చొగిన్

ఆమె యెచ్చట నున్నదో యామె యిచటి
వృత్త మెఱుఁగవలె నన మాతృకలు మేము
నామె చూచుటకే పోదు మామె మేమ
యామెతో నిద్దచెప్పుదు మంచు వెడలి

సేనతో నెన్నియో చెప్పఁగావలయున
యామెకోసము చూతు మనెడువారు
నాలుగైనట్టిది నాలుగా నెదు రెను
రరయుదు మామెకై యనెడువారు
ఇన్నాళ్లు రాకుండ నెప్పుడు లేదు మ
మ్మరయ కంచును నాగలాగ్చువారు
ఏ జగద్రక్షణాహీనకార్యభరంబు
నం దెంటు మసలునో యనెడువారు

నైన పలుగ్రాముములయాను నరిగి యరిగి
తుదకు నొకచోట నా చోట దొరకు ననెడి
మాట చెవివేసికొని యంత మాతృకలు ప్రి
యాణమైరి కుబేరదేశాంతరంబు

వలఁకుల నేత్రపర్వముగఁ బవ్వనికోసగు పచ్చిము త్రియం
బులు నిలువాను కుప్పలుగఁ బోసినయట్టుల నున్న చిక్కెకం
కెల బరువై తలల్ మలచు క్షేత్రములంబయి మింటఁ బైడి యాం
డంగనగల్ విశాలనయనంబులకున్ సరిహద్దులై చనన్

పసువులకు బీడులేకుండఁ బంటచేలు
మసులుటకు వీలులేకుండ మందిరములు
మందిరము లంటు నాకాశమండలంబు
చేలు వ్యాపించెదును దిశాసీమలకును

కనుటకుఁ జేలు మేడలును గాని నిజంబుగ బుద్ధిలోపలన్
ధనము ధనమ్ముగా నయిన తత్పరసీమల నేగి నేగి యొ
వ్వనిఁ గని సేవనంగుఱిచి వార్తయెఱుంగఁగ వేడినన్ గనుం
గొనరును మాటచెప్ప రిదిగో యని సంజ్ఞను నాలకించరున్

జనములు గుంపుగూడి యొకచాయను బాయక శ్రద్ధగానువై
యునికియు నెవ్వరేని యెదిరెట్టా విషయంబు ప్రమాణమైన దా
నిని వచియింపుచున్న కరణిన్ గని మాన్పురులున్ జలచ్చలత్
జనిత కుతూహలాత్మలయి సాగిరి యా జన మున్నచోటికిన్

పదిసెంట్ల గోదుమపైరు కుప్పను వేసి
నట్లున్న కుదిమట్టమైన బొమ్మ
చేతీత చేనేతచీర పచ్చనియంచు
మెఱపునా బొమ్మపై మెలఁగుమూర్తి
పైడికాంతులతోడి ఫాలభాగమునందు
నెఱ్ఱకుంకుమపుబొట్టెసఁగు వెలుగు
నిలుచున్న తీరులో నిఖిలదానవ గర్వ
మపహరించెడు ప్రతిభ భిరామ

గున్నమామిడి పూచె నోకో యనంగ
నవవసంత మనోహరానందరేఖ
యింతి యొక్కతె మాటాడ నెల్లజనులు
మ [illegible] లె నిలంబడిరి చుట్టు

ఒకసంగీతము పాడుచున్నటుల ధారోక్తిప్రసారంబుగాన్
ఒక యాజ్ఞాపరిపాలనంబువలె నేత్రోదారకాంతిచ్ఛటన్
శుకముల్ పల్కుచు నుండగాఁ బరభృతాళుస్వానగానంబు పొం
దికగా స్పష్టములైన పల్కులబడిన్ దీపుల్ పిసాళింపఁగన్

సహజముగ నందకత్తియ జలరుహాక్షి
ఆమె నేయు నుజ్జ్వలనుపన్యాస వేళఁ
గన్నుబొమ్మల చెక్కిళ్ళ కదలికయును
గనుల వెలుగును నందంబు నినుమడించు

ఒక జలవృక్షమందుఁ గుసుమోద్గమమై ధర విచ్చె గుచ్ఛమై
సకల ధరాప్రసూనమధుసారములందున మానవాళి తేం
ట్లకరణి స్నానభోజనకలాపము చేయ సమానభాగమై
మొకరులు కొన్ని యేటికి గుముల్ గొని కొన్నిటి పారఁద్రోలెడిన్

వేల్పునేల యిద్ది వేల్పుల యిష్టమై
నట్లు పూర్వరాజు లట్లు చనిన
దున్ని నాటి కోసికొన్నట్టి వారిదే
అంతమాత్రమయినయట్టి చెక్కు

ఎవ్వఁడు దున్నెవాని దగు నీ ధరణిం దనుజేశ్వరుండు తా
నెవ్వఁడు దున్న వాని దని యిచ్చెను విక్రియయోగ్యమై చనన్
దువ్విన యాస్తులై సురలు కొందఱు దానవులైరి వారలుం
జివ్వకుఁ జొత్తురీ పెఱలజీవితముల్ కృతసేవమై చనన్

ఆ మహాదేవి మా యూరి యాఁడపడుచు
ఆ మహాత్ముఁడు మా యూరి యల్లుఁడన్న
పలుకులందలి యర్థమ్ము పాడువడియెఁ
నూరిలోఁ జెక్క రొవరిదివారి కగుట

ఒక సమష్టికుటుంబమై యున్న యూరు
వ్యష్టిబ్రదుకులుగా నయి వారు దొరలు
సీరు పాలేరు లైరి కల్పించినట్టి
భేదములు వేసఁగిపొలాన బీట్లుగాఁగ

ధన మనఁగ నెట్టు లుండునో
జన మెఱుఁగరు మున్ను బ్రదుకు సారమౌఁ దలిదిఁ
ధనమే జీవితలక్ష్యం
బనఁగా రసహీన మయ్యె నందఱిబ్రదుకుల్

మనచదువు మాన్పించెను
తనచదువుం జెప్పె నసురధారుణి ప్రజ కెం
దును క్రొత్తయొక్క వింతయు
కనఁ బ్రాతయు నొక్కరోఁతగా ననిపించెన్

పరిచితి కల్గినట్టి వగు భావములం దభిమాన మొప్ప నీ
పగతురహాస్యముం దెలిసి పాలసుఁ డా యసురేశ్వరుండు నా
విరియగు స్త్రీయవిద్య చదివించెను దేశము నావిజ్ఞానమే
పరమయథార్థ మంచు పలుపాట్లకుఁ బాలగుచున్న దక్కటా

ఆ దితి గర్భసంభవులయందున నుత్తమధీకులైన ప్ర
హ్లాదుడు నాదిగాఁగఁ బరమార్థవిదుల్గల రైనగాని త
ద్వాదము లీ ధరిత్రిగలవారికి నాత్మ నెఱింగినట్లుగా
మోదముగూర్చు వెంబడిన మోహము క్రిమ్మని దెంత చిత్రమో

వాని నెదిరించిరా యెన్ని వాఁడొసంగి
నట్టి యాస్తులు నిలచెడునట్టిలేవి
భయముతోఁబాటు నధికారపటిమ సౌఖ్య
ములును వదలఁగఁజాలని మోహ మొకటి

ఇట్టి యిరకటమునఁ బెట్టి యెల్ల వారి
ప్రాణ మానంబులను భుక్తపగచుకొనియె
తేనెపూసిన కత్తియై దితిసుతుండు
నమరతతిఁ గొంత లేలిహానములఁ జేసె

పండక వానలేక యిట భారతధాత్రిని మున్ను క్షామమై
యుండనువచ్చుఁ బండియు నహో యిట క్షామముగా నొనర్చె ను
ద్దండుడు దైత్యరాజు తనదండు విమోహితచిత్తవృత్తులై
యుండఁగ వట్టిపైమెఱుపు లూది జయించినయట్లు చూపెడుఁ

నీదు వేలు పెట్టి నీ కన్ను పొడిపించు
తనది తప్పు లేద యనిన యట్లు
మనదె వేలు కన్ను మనదియే యను తెల్వి
మనకు లేని మోహమును ఘటించి

శ్రమలేక జన్మతో సంపన్నులై పుట్టి
అధికారముల నెల్ల నాచికొనుచు
తల్లిదండ్రులు నన్నదమ్ము లీ మొదలైన
ప్రేమబంధమ్ములు త్రెంచికొనుచు
కామాదులకును స్వేచ్ఛామార్గ మయినట్టి
యసురనాగరికత నలముకొనుచు
పేదవారిని మోసపెట్టగా సర్వస
మానసిద్ధాంతంబు మప్పికొనుచు

లోక మెల్ల లోగొను విద్యలోనఁ దమరు
నందె వేసిన చేతులై రక్కటకట
దేవతలుగూడ దితిజుల త్రోవఁబట్టి
యసుర పన్నిన వ్యూహంబునందుఁ జిక్కె

నందమంది పేదవారి నెత్తురు గడ్డ
కట్టి నీవు మేడ కట్టినావు
వారియసురు తీవ్రవాయువు వీవఁగా
తూలి మేడ నేలఁ గూలిపోవు

వెసభూమిప్రజదా స్వతంత్రమతియే విష్ణుస్వరూపంబుగా
నసురన్ గుత్తుక కత్తిరించు నవచక్రాంశుప్రతానంబులై
విసరత్సర్వసమానభావకలితోర్వీశ వైనతేయుండు ప
క్షసమున్మీలిత తీవ్రమారుతతరంగప్రోజ్జ్వలుండై దిగుణ

అందఱకు వృత్తి చూపించునట్టి నేర్పు
నీదు రాజ్యాన వెలసిన నీతిలేదు
దేహాళికి బిచ్చగాడరుదెంచె నేని
లేచి పొమ్మని పారఁద్రోలెదరు గాని

వృత్తులు సర్వనాశ మొనరించిన దైత్యుడు ప్రాణు లెల్ల నే
పొత్తులఁ గుక్షి నింపుకొను పోడిమి చూపను లేక సంఘముల్
క్రొత్తగఁ దీర్తు నంచు నదిగో యిదిగో యని ప్రేళ్ళు సూపు చు
ద్వృత్తి మెలంగఁగా నసుర వేమరుపట్టినవారు మెచ్చుచున్

యంత్రములచేత సర్వకార్యములు చాల
శీఘ్రముగ సల్పబడు నని శిష్టకాల
మఖిల జనములతోఁ బాటు యంత్రములకు
కూడ విశ్రాంతి యది సమకూడు నందు

తక్కిన కాల మేమి యగు ధ్యానము చేయుచుఁ గూరుచుందురో
అక్కట దైవమున్న దని యాత్మయు నున్న దటంచు నమ్మువాఁ
డొక్కడు లేడు సంఘమె మహోజ్జ్వలమౌ పరమార్థమైన యీ
దిక్కున శిష్టకాలమునఁ దెత్తురు జ్ఞానము సంఘవృద్ధికై

ఈ రాక్షససంఘంబున
నారాతా నొక్కజీవి దగు భావిశుభ
ప్రారంభ దింక లే దది
వారు బ్రదుకుచున్న బ్రదుకె పరమార్థమునన్

సువ్యవస్థిత సంఘంబు వొచ్చి చెఱిపి
యే భవిష్యత్తునవొ స్వర్గసృష్టి చేయు
వారలై వర్తమానంబు ప్రళయకాల
ఝంఝగా మార్చుచున్నా రసాధుజనులు

బ్రదికియున్న వారి బ్రదు కెట్లు లన్నట్టి
ప్రశ్న లేదు సుంత భావిప్రజల
జీవితమ్ము గూర్చి చింతతో నడతురు
చిత్ర మైనయట్టి జీవవితతి

అధికారము చేయుటయే
ప్రధానలక్ష్యంబు నాలుగుపంతురు దాని
వ్యర్థ భావిప్రజలకోసము
కుత్రాగుణము హృదయవీధి కూలంకషమై

సువ్యవస్థిత సంఘంబు సుఖముకొఱకు
సుఖము దేనికి ననుభవించుటకు నెవ్వ
డిచట యనుభోక్త జీవుడొ యెవడు వాడు
నాతనిస్వరూప మెట్టి దెట్లనుభవించు

అనుభవించిన నాడు స్వయంభువ యగు
అనుభవించె నట్టి నైచ్యం బదేల
యిట్టిమీమాంస చేయక యెవడుగాని
కాంచునే సృమగు సాంఘికవ్యవస్థ

కొనకొని సర్వదా సుఖము కోరుట జీవుని లక్షణంబుగా
ధనము కలట్టివాఁడు మఱి తా ధనహీనుఁడుకూడ జీవులై
యనుజులు నగ్రజాతులునునై యొక రొక్క రొక క్కొకళ్ళ కీ
దనుజుని పంపకంబునకు దవ్వయిపోయె సుఖానుభూతికిన్

ఆరుమొగముల వేల్పు తా నసురరాజు
రేపు సమయుద్ధమందు దోరించఁగలడు
మరల సురరాజు తొల్లింటిమాదిరిగనె
పరువు లెత్తించును బాలాలపై మొయిళ్ళ

ఈలోపున మీ రందఱు
మేలుకొనుడు పంచి యుండు మీ మీ పొలముల్
కాలోపహతులు పేదల
కా లోపము పూర్తిచేయుఁ డమరేశునకున్

అంత నూరక యుండిన యామె నిభృత
శాంతసుకుమార వదనాంబుజాతమందు
నుపరమించిన శారదయున్ రమించు
చున్నయది సర్వమంగళయున్ జెలంగ

ముద్దెలు మేడలున్ బొలము మే మని మే మని గుంపుగూడి తా
మిద్ది యిదంచుఁ దీసికొను డీయని యిచ్చిరి తత్సమాగతుల్
గద్దియఁ గూరుచుండి యసుఖంబుగ నాయమయున్ శివార్పణం
బిద్ది [illegible]చు వాక్కులననే గ్రహియించెను సర్వసంపదల్

అదియుఁ గోడలిఁ గాంచెడి నదను కా ద
టంచు మాల్యక లేగి నారంత నంత
ముసరుకొని వచ్చుచు న్నట్టి మోహాజలధి
పెద్ద కెరటాల నొడ్డున విడుచుకొనియె

తీవ్రభావంబు త్యజియించి దేహమునకుఁ
దాఁకినంతన సుఖమయి తమ్మిపూవు
చుట్టము వెలుంగులుంగరా ల్చుట్టికొనుచు
పండిన పొలాలమీఁదను బారులాడె

ఇది శత్రుపరాజయ మను
తృతీయాననము

ఓం.

శ్రీ వల్లీదేవసేనావిజయము

ఆ రీతిఁ బలుచోట్ల కేగి సుకుమారాలాపహేతుప్రీతా
నారూఢోక్తుల శాంతవాక్కుల ధనాఢ్యశ్రేణి క్షేత్రింబులన్
ధారాపేతముగాఁగఁ జేతఁగొనుచున్ దానంబుగా శాంత ధీ
శూరత్వాకృతి పేదవారలకు నిచ్చున్ బిల్చి నర్థిక్కులన్

మాసిపోయిన ప్రాఁతమగ్గాల నెలకొల్పి
పరమేశ్వరుని దిగంబరత మాన్పు
మూలఁబెట్టిన రాట్నముల బైట తీయించి
విదియచందురునకు విందుచేయు
పునరుద్ధరించి చెప్పులను గుట్టెడు వృత్తి
మాతంగకన్యకు మన్నన యిడు
బీళ్ళ కాలువగట్ల వేలముల్ మాన్పించి
నందీశ్వరునకు నానంద మిచ్చు

కుంభకారవృత్త్యాదులు కూర్చి సురల
విఘ్ననాయకునకు మరి వీరభద్ర
దేవునకు సమకూర్చును తృప్తి సేన
మెట్టినింటికి వెలుఁగయి మెలఁగుచుండి

మత్తిలి దైత్యనిర్మిత సమాజమునందు ధనాధికారముల్
గుత్తకుఁగొన్న పాలసులు కొంకటు మోహముగొన్నకొంద(ఱు)
న్వెత్తుగ దేవసేన జగమెల్ల ననాగరకంబు సేయఁగా
నెత్తిన యెత్తటంచు వచియించి పరిహాసము బిట్టు చేయుచున్

అగ్నిశిఖాభమౌ నామెశీలమునకు
గృహ మంట దను ధూమరేఖ చెప్పి
అంబుజాప్త వెలుంగు లామెమాటలకుఁ గా
దన్య మన్నట్టి వేడిమిని జెప్పి
వైదికం బయిన తద్వాదంబునకు పాఁత
యవి మాట లన్న లౌక్యంబు చెప్పి
యచ్చవెన్నెలవోని యా పరిసన్నాత్మకు
తర్కజాటిల్య శైత్యంబు చెప్పి

అమృతమయమైన నిత్యరసాత్మకును ద
దీయ పూర్వజనుస్సంస్కృతికిని సుంత
య్యైన సంబంధ మొలయునియట్టివారు
ఉచ్చరింతురు సేనతోఁ గచ్చెకట్టి

ఈ దేవాసుర భావయుద్ధ మిదియుఁ సృష్ట్యాది సృష్ట్యంత మం
చాదిఁ లోన నెలుంగు సేన యొకనా డా దిక్కునఁ మొగ్గ నే
డీ దిక్కుంబడి మొగ్గుచూపు నని నా రే మన్ననుంగాని కా
నీ దైవం బెటు లున్నదో యనుచుఁ దా నెంచు ప్రియాదతుఁడై

దైత్యభావంబును యథార్థతరమొకట
దాని కొక్కటి దగవు విశాండ జల్ప
ములకు దగ్గరిబంధువు మోహాబుద్ధ
సేత వారియందునఁ త్యజించినది తగవు

కొందఱు దైత్యభావమునకుఁ మును దాసులు దేవసేన వా
క్యంగుమనోజ్ఞచంద్రికల హృన్ననకైరవముల్ ప్రసన్న భా
వేందిరఁ బొంది దైత్యుఁ డొడవించిన సర్వము దుష్టమంచు చొగిఁ
నిందపొనర్చుచుం బరిగణింపక యుండఁగ దాని లేశముఁ

తిరుగుచుండఁగ నొకవాడు దేవసేన
వారిలోఁ గొందఱుం బిల్చి వత్సలత్వ
మెనయఁగా బుజ్జగించుచు నిట్టు లనియె
మందహాసంబు సెలవున నందగింప

పృథివిని సర్వమిష్టమును యేదియు లేద తలంచి చూడఁగా
నధికము మంచి దైనయెడ నయ్యది మంచిది యందు మందులో
నధికము చెడ్డ దైనయెడ నయ్యది చెడ్డది యందు మందుచే
శిథిలముగాగ సర్వమును జేయఁగరా దది యెప్పుడైననుఁ

హరి తన చక్రధార నఖిలాసురుల౯ మడియించలేడె తా
నగనిముసంబులోన నెప్పుడైనను తా నటు లాచరించెనే
యుగయుగ వేల్పులైనను నహంకృతిచే మితిమీరిపోయిన౯
ధరణికిఁ జేటుగాదె యది దానవభావము వేఱ యున్నదే

సేనలు తెచ్చి శీఘ్రముగఁ జేర్పఁగ నావిరితో మహాత్వరా
యానము చేసి యందఱు ప్రయాణముచేయఁగ వీలు చూపి సొం
తానికి డబ్బుచేసికొను దానవుఁ డయ్యది బండి దోసమా
దేనినిగాని దుకొనుతీరున నున్నవి మంచి చెడ్డలు౯

కాశికిని బోవనగు వర్తకంబుసేయ
వచ్చు బంధువులను జూడవచ్చుఁ బోయి
శీఘ్రముగ వేయిపనులను చేయవచ్చు
ధూమశకటంబు గాదన్నిత్రోయ నగునె

ఒక యిది యేమిటి దానవుఁ
డొకవంద జగత్ప్రయోజనోపాయంబుల్
ప్రకటితమహిమము లాశ్చ
ర్యకరంబులు చేసి వాసినా? కా దనుటల్

ఓయీ! భారతదేశ పూర్వఋషు లెట్లో దివ్య మధ్యాత్మ వి
ద్యాయోగంబున సంఘజీవన ప్రశాంతాధ్వంబుల౯ లోకవి
ద్యాయోగంబునయందున౯ ప్రకృతిశాస్త్రప్రౌఢమార్గాన దై
తేయోపార్జిత లట్లు సూక్ష్మధిషణా దీవ్యత్ప్రియాపండితుల్

మయుఁడు శంబరుండు మరి రావణుం డెంత
యెంత పండితులు నహీనమతులు
నంతకంటెఁ గూడ నాధునికులు మహా
మహిము లనుట రిత్తమాట కాదు

కడు ననంతయుగంబులుగాఁ జెలంగు
ధాత్రి యిది నిన్న మొన్నటిదానిగాఁగఁ
జెప్పి ప్రతిదియుఁ గ్రొత్తగా సృష్టిచేయఁ
దమకు మించినదానికెత్తెదరు వారు

కొన్ని తపస్సుచేఁ గనుఁగొనఁగునట్టివి జీవధర్మముల్
కొన్నిటిఁ దెల్విచేఁ దెలిసికొనఁగునట్టివి శీలధర్మముల్
కొన్నిటి జేసిచూచి కనుఁగొనఁగునట్టివి లోకమందుఁ దా
మన్నిఁటి నొక్కసృష్టిఁ గను టాసురమానసవృత్తి యయ్యెడున్

పన్నవఁ డిప్పుడాఁడె యగుఁ బౌరుఁడు దానవరాజ్యమందు నా
సన్నములైన స్వసుఖసాధనసంతతిలాభ మెల్ల సం
పన్నులకే యవం డసురవర్గము చేరును వానిదే సమ
స్తోన్నతి పేదవాఁ డొకఁడు పుట్టినగట్టుక యూఁగులాడెడున్

బిచ్చ మెత్తుట యిప్పు జీవించుత్రోవ
చూపఁగాలేఁడు రాజన్య శూరమౌళి
వాని వ్యూహమ్ములో నెంతవరకు నీవు
చొత్తువో యంతగా నీవు శూరుఁ డగుదు

వాఁడు సంఘమ్మునందు దైవంబునందు
జీవ విషయంబునందునఁ జేసినట్టి
మార్పు లిహలౌకికార్థసంపాదకములు
పారలౌకికసంప్రాప్తి బహిరవెట్టు

గృహ్యాముల్ శ్రౌతముల్ విధుల్ కేవలముగ
ధర్మ మాచార మిచట సంధానపఱచు
మట్టి కాదాయె దేశంబు మనుజు లన్న
మట్టి యవుదురయేమి ధర్మంబువదలి

అందఱును జీవులే భేద మనుచు లేద
యేని భేదంబు తనువులయందుఁ గలదు
ఇష్టములయందునను మనోవృత్తులందు
కలదు చివరకు మాటలోపలనుగూడ

పుట్టుకఁ బెంపకంబునను బొందు గుణంబులు మానవాళిలోఁ
బుట్టుకలోనిదే గుణము పొందెదు నేడు తరాల మారుపా
యిట్టుల మార్పుచేసి వెలయించిన లోకము నేకబుద్ధిగాఁ
బట్టెద మన్న సాధ్య మను పల్కటు లుంచిన సర్వముక్తి కా

అవియె కావు తినెడు నాహారమునఁగూడ
గుణము సంక్రమించు జనులయందు
నఖిలధాత్రి దొరకు నాహారములయందు
నొక్కగుణమె తెచ్చి యుంతు రెట్లు

నమ్మక మేమొ పెంపకమునన్ దన పుట్టుక చేతఁ బూర్వ జ
న్మమ్ములఁ జేయు కర్మలవలనన్ మఱి కాలపుమురిచేత గా
జ్యమ్మును జేయువారిదగు నాద్మృతిఁ బోత్సహానంబుచేత రూ
పమ్మున బొందు నీ సకలభావములున్ గదుఁ జంచలంబులై

ఇది వేయిమార్గములుగాఁ
గదలిక గల జగముయొక్క కదలిక యే యా
స్పదముగ నిజమును నెవ రెఱిఁగ
గెదరో వ్యర్థపరియత్నకృద్ధీశాలుల్

ఎచట మొదలుపెట్టి నచటు తా నట్టిదో
తెలియ సులభముగను దేలిపోవు
పడినయట్టిచోటు విడిచి యూ రెల్లను
విడతలుగను బోయి వెదకినట్లు

ఇంతకు నేను చెప్పునది యేమి యనంగను నాత్మవస్తువున్
చింతనచేయు మోహమును జెందకు మెప్పుడు నారియందు వా
రింతకు మానవాభ్యుదయహేతుక లౌకిక సౌఖ్యసంతతుల్
సంతనపెట్టఁ గన్గొనిన సాధనసంతతి వీడఁ బోకుమీ

వీరు కన్గొన్న సాధనవితతియెల్లఁ
బూర్వఋషు లెఱింగిన సాఖ్యములును గలదు
ధనము కావలె వానిఁ బేదలకుఁ గూడ
నందుబాటున నుంచగా నద్ది యెట్లు

ఇది లోకసూత్రముల ముడి
బ్రదుకనఁగా దార మొకఁడు వదలిన నైనన్
పదిలమ్ము చెడునా జివికిన
పది వానికి నుట్టిత్రెంపఁ జాల్పడెద రహో

ఈశ్వరానుగ్రహము చేత నింతవరకు
మాను భారతధర్మంబుమీఁద బుద్ధి
నిలచినది ధర్మ్మములు సుఖంబులఁ ద్యజింప
నేటికి గృహస్థులైనవా రెవరుగాని

పూవు పరిమళించుఁ బుట్టగానే యనం
గను బ్రాహ్మజన్మసంస్కారరేఖ
ఆ వాడ చిలుకయు నా వాడ పలుకులే
పలుకు నన్నయది పెంపకము గుణము
ఒక విత్తు వేసిన నొక చెట్టు మొలచునా
యన్నది రక్తగుణాతిశయము
అయ్యు నింగువ కట్టినట్టి గుడ్డ యనంగ
స్వల్పవిద్యాగంధపాటవంబు

ప్రకృతి యెంతటి యపరిహార్యంబొ చెప్ప
నీ మహావాక్యములు శాస్త్ర మింతకంటెఁ
జెప్ప దెవ్వన యన్నింటిఁ జేర్చి సాధు
మార్గమున నడు టొకఁడె ధర్మంపుటిక్క

పడినచోటనే వెదకికోవలయు నన్న
మాట నిధనంబు మేల్స్వధర్మమున ననుట
అల స్వధర్మ మనంగఁ బైయర్థమెల్ల
నంచు వచియించిఁ 'సేన' పంపించె వారి

ఇది శత్రుసంపద్గ్రహణ మను
చతుర్థాననము

ఓం.

శ్రీ వల్లీ దేవసేనా విజయము

జగ మెల్ల దేవసేనా
నుగమై దైతేయకృత వినాశనసుఖముల్
తగ నూలుకొలిపి ముక్తికి
సుగమం బగు బ్రదుకుతెరువు శుద్ధపఱచుచున్

బ్రదుకుటనే యొక్క పరమార్థమైనట్టి
విద్యలోఁ బరమార్థవిద్య కలిపి
ధనముతోపాటు సత్యమ్మును ధర్మంబు
బ్రదుకుపద్ధతియందుఁ బాదుకొలిపి
నాటి నందుబాటులోనికిఁ దెచ్చి పేదవా
రికిఁ గూడ దైతేయకృత సుఖములు
చెదలుపట్టించిన సిద్ధాంతములలోని
మేలిమియంతయుఁ గీలుకొలిపి

స్వర్గసుఖమైన స్వర్గంబు సంతరింప
నాశ లుడిగినయట్లి దైత్యపతి యింక
మనకు లాభంబు లేదని చనియె నింట
కంటెను శ్మశానమే లాభకారి యనుచు

తగినంత విశ్రాంతి ధాత్రీజనుల కెల్ల
చేకూర్ప యంత్రముల్ స్వీకరించి
భూప్రజ సోమరిపోతులు కానంత
వరకును యంత్రముల్ పరిహరించి
విశ్రాంతికాలాన విద్యాసమార్జనో
పాయంబు లన్నియుఁ బదిలపరచి
అల్పసంస్కారుల నల్పబుద్ధుల రాజ్య
పరిపాలనమునుండి బహిరవెట్టి

వ్యయములేకుండ ధరణీప్రజ కెల్ల
నెల్లయెడల విద్యాసార మెఱుఁగఁ జేసి
స్వర్గసుఖమైన స్వర్గంబు సంతరింపఁ
దాను తనయూరి కేగెను దైత్యరాజు

పల్లెలతోడి సంబంధంబు చెడకుండ
నడవిలో నొక పల్లెయందు మనుచు
నడవి పూచినవేళ నాపూతపై సన్న
లేఁతవెన్నెల చెంగలించువేళ

మలయాచలానిలంబులు దేవసేనాల
కంబుల వ్యాజాన కదలు వేళ
దైతేయజనిత బాధాప్రవృత్తి సమాగ
తానందరేఖా విహారవేళ

స్వామి దేవసేనప్రక్కన కూర్చుండి
ఆమె సన్నపైటయందు నున్న
రెండుతేంట్లలోన నొండు గోటను మీట
సేనచేయి స్వామిచేయి కలిసె

అది చివురాకుబాకుదారహస్తమునందలి యల్లెత్రాటి తే
టి దరహాసోగ్రకాహళము రేపను టంగున మ్రోసెఁ గానలోఁ
గదలిక పుట్టి లేఁజివురుగగ్గురు దగ్గనుండి శౌర్యమె
త్తి దెసలఁ గ్రమ్మె భావజుని తేజము మాసిన సర్వసేనలున్

ఆకసంబున వ్రాలి వయ్యారముగను
తీయవెన్నెలదారాలు తీయుచుండి
చెక్కుటద్దాలపీడల చెలువు గూర్చి
చానయందమునఁ బొడిచెను చందమామ

ఇద్దఱును డస్సి నిదురించి యేదొ వేళ
మేలుకొని మేలుకొననట్టి వేళ స్వామి
లేమ చెక్కిళ్ళమీఁద పల్లీ యటంచు
నూదె [illegible] యూరుపు పాదుకొలిపి

మేలుకువ వచ్చిరాని మొక మేలిసుఖంబగు నిద్ర మాగు క
న్నులఁబడి యూగులాడగఁ దనూగతమై పులసత్వ మొప్పలో
పల నొక తేలు నంటఁ బొడువంగనె వెంటనె దద్దరిల్లి వి
హ్వలగతి లేచినట్లు జలజాయతలోచన లేచి నిల్వఁగా

లలన విచాలనంబున మేలంకువవచ్చెను స్వామికిన్ సితో
త్పలనయనావిలోచనపదంబున నెఱ్ఱనిసంజ చూచి చిం
దులు సవరించుకొంచుఁ దన దోవతికొంగులు మూటకట్టి యం
జలిఁ బతి లేచిచూచెన యుషఃప్రతిరక్తిమ కాకపోవుటల్

తెల్లగా నిలుచున్నది వల్లి కాదు
నెఱ్ఱగా నున్నయది తూర్పుటెఱుపు కాదు
తెలివివచ్చిన స్వామియు దేవసేన
పాదముల వ్రాలి యొకక్షమాపణను గోరె

తొలఁగి నిలంబడెన్ సజలతోయజలోచన స్వామి లేచి క
న్నుల నపరాధమంతయును నూల్కొన కంపన మందుచున్న దో
సిలి యిడి యాననంబు చిఱుచెమ్మట పోయఁగ సేనచేత వే
ళ్ళులు గొను సాహసంబునకు లోగనిగుండియతోడ నిట్లనెన్

తోయజపత్రసుందర సుఘదృవలోచన! నిన్ను హేమ వ
ల్లీ యనఁబోయి వల్లి యనుకే యిట నా యొనరించు తప్పు త
న్నో' యని యేమొ తొంటివలె నిప్పుడు నే బలవన్నిబద్ధ బా
హాయుతదేహఁ జేయుటకు నైనను జంకెదనే జగన్నుతా

ఎఱవాగు హొన్నకను తా
మర మరలింతు నవనీతమానస! యసురే
శ్వరు తప్పు క్షమింతు హృదీ
శ్వరు తప్పు క్షమించలేవె సన్నితినిధీ

ఎఱుపుకంటియందు ఎఱుపురే జంకించు
కేలుపూని నలుగు చేల బూని
చెమటబొట్లు లున్న చిబుకంబు పూని యో
చెలియ; నినుఁ బ్రసన్నఁ జేసికొందు

కనుగొని దేనసేవకడగంటను నీటిని గోటమీటి యి
ట్లనెఁ బ్రభు! లేదు నీదుదెస నల్పము దోసము దోసమెల్ల నా
దని యెద భర్తకై యడిగినప్పుడు బ్రహ్మను శూరుఁ డంచు వా
యని జనుదెంచె నక్కట మదేకమనస్కుఁ డటంచుఁ గోరకే

మూఁడులోకములకు మూలకందంబైన
యత్తగారు కలుగ నమర గంగ
మరియు వచ్చె నింట మాగినగుణ మిది
తెలిసి తెలిసి నేన డిగితి నిందు

అందుకుఁ గాదు గాని ప్రభువా! నను నీ పనిమీఁద బొమ్మటం
చుం దితిజేందు? మాయతొలచుంబనిమీఁద నిదేమిన్యాయ మా
నందనికేతనాస్య యిది నమ్మగఁ జాలకపోతి నెవ్వరో
కొందఱు నాకుఁ జెప్పినను ఘోరముగా నిటు సేయుటుందునా

నే నేమొ లేచివచ్చిన
దానిన యనిమోదను మఱియుఁ దగినవిధానన్
దానికి జరిగిన దండురు
నే నే మొగమునను దండ్రియింటికిఁ బోదున్

దితిసుతు బాధలందు ననుఁ దేఁకువఁజూచెను లోక మిప్పు డా
దితిసుతు బాధలేనితఱి దేశము భోగపరంపరా త్వరా
మతి సుఖశాంతనీతి మృదుమార్గము పట్టదు పోయి కానలో
బ్రతికెద లోపలన్ విను శివప్రతిరూపము వెల్గ జేయుచున్

ఇప్పటికి నైహికంబున నిప్పు వెట్టి
తకట వైరాగ్యమునకును నద్దు రాకు
మనుచుఁ జను సేనమార్గమునందుఁ దోలఁగె
స్వామి బహుదుఃఖభారవిషణ్ణుఁ డగుచు

ఆ వల్లి యెవ్వ రాయను
సేవాభావంబుయొక్క స్థితి యెట్టిది తా
నో వెడలివచ్చె స్వామికి
నా వనిత సుఖంబుగూర్చునా యను చింతన్

ఆమె శబరకన్య యగుటచేఁ దా నేగి
సవరగూడెములకు జలజనేత
అచట లేవలంచు నఖిలపల్లీ పక్క-
ణముల కేగి గౌరవములఁ గొంచు

ఎల్లెడ వల్లిగౌరీసుతు లే వినిపించెను వల్లి యిందిరా
వల్లి జగద్రమార్ఘరిణి వంశెన శ్రీతనువిద్యుదాభ సం
పల్లలితాబ్జనేత్ర సుమనూసముపాత్తనమాప్రసాదితా
పల్లలితాఖిలప్రజ కృపామధుసారణి యంచునంగడన్

తొలి రక్షించిన మార్గముల్ సకలవృత్తుల్ విద్యుదుద్యన్మహో
జ్జ్వల యంత్రంబుల సాయమై బహుళవస్త్రంబుల్ పదార్థాళి బా
హులఁ బండించిన వెల్లెడన్ గొఱఁతలేకుండంగ విశ్రాంతివే
ళల భూమీప్రజ జ్ఞానవాపికల వాలాయంబు నోలాడుచున్

ఇంటింటం గన సేన, సేన పదసామీప్యంబునన్ వల్లియున్
జంటల్ గాగను రమ్యచిత్రములు భాస్వద్వర్ణముల్ నిల్పి వా
ల్గంటుల్ శ్రీమధురాకృతుల్ తనకు సీఁగా మంగళారాత్రికల్
వెంటన్ వెంటనె వల్లిదేవి నుతులన్ వించున్ హాసనేత్రమై

ఏ బని చేసినన్ దొలుత నిందుశిశూపమఫాలభాగ గా
ర్యాపతితంబగా శశికళాభరణున్ నుతియించి భక్తితో
నాపయి దేవసేన నుతులాడి యనంతర కార్యనిశ్చయ
వ్యాపృతబుద్ధియౌ ననుచు వల్లి జనంబులు చెప్పఁ జెప్పఁగన్

కొంచెము మాత్సర్యమ్ము వ
హించిన సేనకును నాము శ్రీవల్లిన్ భ
క్త్యంచితఁ గనుగొనవలె నని
పించెన్ మమ్మడుగుగాఁగఁ బ్రీతి రహించన్

పనితంబే గతిఁ గూడు గుడ్డలకు లోపం బింత లేకుండఁ జే
సెను మఱి దాను ధరాజనాళికి మరిన్ శ్రీవల్లి సేఁతన్ వినూ
తన శాంతాకృతులం బ్రసన్నమతులన్ దత్త్వాత్ములం గాంచుచున్
జని తా వేయు పునాదిపైనను మహాసౌధంబు గన్నట్టులన్

పొలతుక వల్లి యొక్క నుతి బొందెలు కుల్యలు సన్నపంట కా
ల్వలు చిఱుతూములున్ నదులవంతెన లాపగ నాగు నానక
ట్టలు పెనుతూములున్ జలవిడంబన లంతటఁ జీలుచున్న యో
రలబడి లక్షలాది యెకరాలకుఁ బాఱుదలల్ విచిత్రమై

నిరతంబు నెండలోఁ జరియించుటం జేసి
ముదురు తేలిన నల్ల మోముతమ్మి
బహుదూరము దినమ్ము స్వారి చేయుట చేసి
కఠినీకృతంబైన కాయవల్లి
ఎల్లచోఁ బనులు చేయించుట కనువుగా
నధికారభావాబ్ధులైన కనులు
పనివడ్డచో సిద్ధపడుటకు వీలుగా
నొడల నత్తుకయున్న యుడుపు లొప్ప

పూని గజసారణి వినిర్మాణ మొకటి
పర్యవేక్షించుచున్నట్టి వల్లిఁ జూచె
సర్వదేశంబు నచ్చటఁ జానయాజ్ఞ
చేతఁ బాలింపఁబడుచున్న చెలువు తోఁచ

బొమ్మలఁగోనఁ గన్గొనినపోలిక చాలిక గుర్తుపట్టి యం
దమ్ముగ నేత్రయుగ్మమున దర్పము వెంటనె మారిపోయి య
క్రమ్ముగ వచ్చి సేన పదపద్మములంగున వ్రాలె వల్లి యా
గ్రమ్మగు నేత్రముల్ సజలతామరసంబులఁ గ్రేణిసేయఁగన్

తిగిచి కౌగింటఁ బూనిన దేవసేన
కౌఁగిటనె పిల్లువినయంబు క్రమ్ముకొనుచు
వ్రేలుచుండిన చెల్లెలివిధము చూచి
విమలహృదయంబునన్ సేన వెన్నయయ్యె

ఈమె సన్యాసిని యామె సంసారిణి
కట్టినవంతైన కౌగిలింత
ఈమె దేశికమూర్తి యామెయు శిష్యరా
ల్పరమ విద్యాసంధి వారిప్రేమ
ఈమె పునాది తా నామెసౌధము భావ
ములు వారి వన్యోన్యపోషకములు
ఆమె తత్త్వము తన్మయత యామె స్వర్గ మ
ర్త్యముల కూడలిసమాగమము వారి

దనఁగఁ జూచెడివారికి నబ్బురముగఁ
దోఁచె గుండియలందున దుడుకు తగ్గఁ
దూములం జెంగలించుచు దూఁకుచున్న
నీర మొక కొంతదూరాన నిలచి ప్రాతె

ఇది నిరంతరాభ్యుదయ మను
పంచమాననము

ఓం.

శ్రీ వల్లీ దేవ సేనా విజయము

ఆమెయిఁ దారహీనసలు సితాసితవర్ణసమాన వృత్తులున్
స్వామిని జేరఁగాఁ జనిరి ద్వాదశసామిని మీలితాక్షు ను
దామ ఋతుప్రభాశబలితప్రణయానతచారువక్త్ర ని
త్యామృతవృత్తిచే నసము నంచదహీనచలత్తనూచ్ఛవిన్

స్వామిని జూచినప్పటికి సారసలోచన లిద్దఱున్ మరే
మో మది పూర్వ మొకర్తురుగ నున్నయుఁ బోయిన దిద్ద ఇద్దఱై
స్వామిని వేఱువేఱుగను భావనచేసిరి వారియూహ రే
ఖామితమూర్తియై పతియుఁ గన్పడె మాఱిప్పుడి వారు చూడఁగన్

తలపయిఁ జిన్నిచంద్రురునిఁ దాల్చిన సామికి బాజుబొందుగా
దెలి రుదురాక పేరుగను దిన్నని పెంజెవితమ్మ గత్నకుం
డలముగ నాదిదేవు జఘనంబున జుట్టిన పట్టుపట్టుగా
నలఘువు దేవసేననయనాబ్జములందున స్వామి కన్పడెన్

లీలఁగఁ జేయుమీఁదఁ బఁళించిన సామికి మేత్రలాడగా
వీలుగ నెందునెం దొంపుశ్వేళ్లక యుండెను సాదు నందు ను
య్యాలల నూచు పట్టుపరుపై కనిపించెను పల్లికంటికిన్
నీలకునూర మేఘ కమనీయతనూచ్ఛవియైన సామికిన్

స్వామి వారిని గాంచి యాశ్చర్యమందెఁ
జెలువ లిద్దఱకును నింత చెలిమికలిమిఁ
జెలిమి సాగుచునుణ్ణని సేన యప్పు
డంతకోపమ్ము నందుట యబ్బురమ్ము

ఈసును బాసి చెల్మిమెయి నిద్దఱుభార్యలు నుణ్ఢఁజేసి యా
శ్వాసముపోఢమైన పతిసౌఖ్యనుఖోపము నెంచి గాఢచిం
తాసముపేతచిత్తమున దాసురసాధ్వులఁ బల్కరింపక
లో సుడివొంద స్వామియుఁ దళోదగులున్ బతిచిత్తభీతలై

మరియు నిపుడు స్వామినాన్నన లందెను
వేళ గాదటంచు వెళ్ళుచుండ
స్వామి సేవజఘనవైభవం బారసి
యరిగి యామెచేల నాహరింప

వెనుదిరిగిఁ చూచె వల్లియుఁ
గనుగోసలయందు నిప్పుకణములు సెదరన్
తన కనులు మొయిలుజతగా
తన నడకయు ఝుంఝుగాఁగఁ దా నడచి చనెన్

లలనయు రక్తి లేని కనులంగని స్వామిని దేవసేన కొంద
దలపడి స్వామి యొందు చిఱునవ్వున నాయమ చేల ఎడె ను
త్పలదళ నేత్రయుం బతిపదద్వయి మ్రొక్కి ప్రశాంతవాహిని
సలలిత సాధుయానమున సాగి చనెన్ గిరిగహ్వరంబులన్

అకవచ శాంతిమైన కుసుమాయుధపైని నరోష సేన కా
నకుఁ జని వాన లెంకల దినంబులు సాధుతపంబు సేయుఁగా
సుకములకోర్కి లేనిదగు సుస్థితిఁ గన్నులు మూసి గుండె లో
పలి యొకమూర్తి కన్బొమలపై నిలిపెన్ ప్రహసత్ష దాస్యమున్

అగతి దేవసేన చన నాత్మనిలీనుఁడు స్వామి శాంబర
స్త్రీగుణభావనా మధురచిత్తుఁడు నామెఁ బ్రసన్నుఁ జేసికోఁ
గా గణుతించి యామె వెదుకన్ బహుదేశము లేగ వల్లి తా
నేగినచోటి కేగక హృదీశ్వరు వేఘొలయించుచుం జనెన్

ఏ యూరి కేగిన నా యూరఁ దను పరి
శ్రమలను రక్షింప నమరిన దని
ఏ పొల మ్మేగిన నా పొలమ్మున వారి
సారణీపంక్తులు సాకిన దని
ఏ యేరు చూచిన నా యేటిపై సేతు
బంధమ్ములను జతపరచిన దని
ఏ కోన కేగిన నా కోనలో విద్యు
దుదితప్రణాళికల్ మొదపిన దని

వల్లి జగదేకరక్షణోత్ఫుల్లమతిని
జెప్పఁ జొచ్చిరి నాలుగు సీమలందు
నెచటి కేగిన నిప్పుడే యేగిన దని
వల్లి యనినను గాదు శ్రీవల్లి యండ్రు

అగ్నిభయంబు మాయఁగ శిలాగృహములు
కట్టించుటకుఁ బదకముల నత్తె
నీటియెద్దడిపోవ నిలువులు త్రవ్వించె
బెట్టయూళ్ళలను వాపీచయంబు
సమయాన సుఖముగాఁ జనవిశాలమ్ముగా
బాటలన్నియును నేర్పాటుచేసె
మురికిపట్టణముల నిరుకువీధులను బా
లింపఁ గ్రొత్తవి ప్రణాళికలు వేసె

అధికముగ దైత్యపతి తనయాజ్ఞ నెఱపఁ
బెట్టిన విభేదములను మాన్పించె వల్లి
వివిధసృష్టిరహస్యముల్ విప్పి చెప్పి
చేకొను మనస్సులను విమలీకరించి

అందఱు జీవులే మఱియు నందఱకున్నవి క్షుత్పిపాస లా
యందఱు దుఃఖముం సుఖము నందెద రందఱు స్త్రీగతస్పృహా
స్పందితవృత్తులే పయిని వ్యాధులు నాథులు బిట్టుమృత్యువుల్
కొ ఱకుండి లేవటవె కొందఱకివ్వి సమానధర్మముల్

మరియును జూడ మానవసమాజమునం దసమానధర్మముల్
నెఱయును సర్వదా కళలనేరుపులందు బలాబలంబులం
బరువడిఁ జిత్తవృత్తులను వచ్చెడి విద్యలయందు దా నహం
కరణము స్వార్థముల్ జననికాయమునందుఁ బ్రవృత్తిహేతువై

కూర్మి సమానలక్షణము కోరి విచారణ చేసినన్ దనూ
ధర్మములందు భేదసముదాయము చింతనచేసినన్ మనో
ధర్మములందు రెండు నిరుదారులఁ జక్కఁగ నేర్పరించి యీ
మర్మము దాచ కేలవలె తెన్మపతి జీవిసుఖం బదైత్యుఁడై

పిడుగునకును బియ్యమునకు
నొడపక సముకూర్పురా దొకేమంత్రమ్ముల్
బిడు గడచును బియ్యమ్మో
యొడలిని రక్షించు మన సహా! పిడుగుసుడీ!

బ్రిమయగఁ జేసి యందఱును బైకివిరాగను జీవితావకా
శములు సమానమం చనినఁ జాలు నొకో యధికార మెల్ల ను
త్తము లనుకొన్న వారికెకదా సమకూడుట జీవితావకా
శములు సమానమం చని వెసం గికురించుట యేలో దీనులన్

కర్మ యున్నది జీవుఁడు కలఁడు తదను
గుణముగా సాగు సుఖదుఃఖకోటి జగతి
కడఁగి ప్రతివాఁడు మోక్షాధికారి కాదు
కడఁగి ప్రతివాఁడు రాజ్యాధికారి కాదు

చాతురిచే వివేకమున శాస్త్రము హార్ద నిగూఢ వాక్య ని
ర్ణీతము నీ జగద్గురువనీతి సహస్రముఖంబులన్ బరి
స్ఫీతముగాఁగ నొక్క ముడివెట్టవలెన్ సహసా విసర్ణయం
జాతతజీవకోటికి భయంకరమై యొసలారకుండఁగన్

ఈ మెయి తద్రహస్యముల నెన్నిజగంబున దైత్యబుద్ధి వ
ల్లీమృదుగేహవల్లి విమలీకృతముంబొనరించి భారత
శ్రీమతిఁగోని శార్పు విచరించి ప్రజాఖిలజీవనంబు ధా
రామృదుశాంతిగానసుధురంబుగఁ దీర్చిన తీర్పు చూచుచున్

పతి తనకోసమై విరహభావకృశుండయి వచ్చెడున్ స్పృహా
మతి యని వల్లికిం దెలిసి మానిని మానని మత్సరంబుచేఁ
బతికిసి నందకుండఁ జను స్వామియు వల్లి పొనర్చు సత్క్రియా
తతి విని కాంచుచున్ విరహతాపము మున్మడిగా నెసంగఁగన్

ఒకయూరఁ గుండపోతఁలు
మొకములు ముక్కులును గనులు మూఁసవడ ముశూ
చికము లవి పిల్లు రేగిన
చకితాత్మయు వల్లి వదలఁజాలద యచటన్

ఆ జాలిగుండె బాలిక
పోఁజాలద యుపటు వదలిపో దనుచుఁ ద్వరా
శ్రీజంఘాలుఁడు స్వామియు
వేఁజని కనె వల్లి హృదయవీథిమల్లిన్

పరులకోసము దైన్యపడు భావమంతయు
కనుబొమ్మలందునఁ గందళింప
పరిచర్య సాధురూపము పొందినట్టుల
నడచుచున్నట్టి యందంబు తెలుప
ఇల్లిల్లు తనకోసమే చూచుచున్నట్లు
కనులలోపలి వెల్గు కానిపింప
ఆత్మజీవితము సేవార్థ మన్నట్లుగా
నడికట్టు క్రొత్తచిహ్నమ్ము నెరప

సర్వమును దైవ మన్నట్టి సన్నయూహ
లేఁతచిన్నారి నవ్వుతూలిక రచింప
బహుళశత ప్రార్థనాత్ముల పట్టు వల్లిఁ
గన్గొనియె స్వామి నిలచి యేకాగ్రమతిని

తా నెదురుపోయి వల్లికిఁ గానిపింపఁ
బెరిగి మరి యొక్కయింటఁ గన్పించె నేమి
యిప్పుడే వత్తు నంచు నే స్మృతివహించు
వల్లి యాననబింబంబు తెల్లపోయె

తన యపచారము స్మృతి.వ
చ్చిన దుఃఖంబో జనంబు చెందిన యీ వ్యా
ధిని గూర్చినట్టి దిగులో
వసతామణి సరిహరించు వల్లభు సతనిశా

ఆలఘుప్రీతుఁడు స్వామికూడఁ బరిచర్యాభావముంబూనిన
ట్టుల నా వేసము వేసికొంచు నటు లిట్టుల్ పోవుచుఁ దీనతా
చలితాస్యుం డయినట్లుగా నభినయించన్ వల్లి కన్గొంచుఁ బే
రలుకన్ భర్తనుగూర్చి యిట్లనియె మర్యాదాకఠోరంబుగన్

మనుజుల కష్టముల్ దివిజమండలికిన్ బరిహాసపాత్రముల్
మనుజులుమాత్ర మా దివిజమండలి నెప్పుడు నాశ్రయింతు రే
మనియెద వన్న స్వామి చెలియా! పటుకోపము సంహరింపవే
వనులను దేవసేనయుఁ దపం బొనరించు ననుగ్రహింపవే

తమ యాహారవిహారముల్ శుచితకున్ దవ్వై దురాచార సం
ఘములై కొల్చినక్షుద్రదేవతలుగాఁ గాంతామయుల్ భూప్రజల్
తమలో నున్న యనంతు నన్నెఱుఁగ రీత్వగ్ఛాంతసేవాపరా
క్రమముల్ మెత్తురటంచు నవ్విప్రభువున్ శ్రాణచ్ఛటాభూతుఁడై

తన యోగవిద్యచేతను
జనముల దగు వ్యాధి మాన్చి జగతికి యోగా
సన విద్యయె వ్యాధినిరా
సనహేతు వటంచుఁ జూపి స్వామియుఁ జనఁగా

పతివెంటంజనె బాల బాలకదళీపత్రంబు చెక్కిళ్ళ సం
గతి లేకన్ గతిశేకశాలఁ బతియుం గై బూని యా చెక్కిళుల్
బతిమాలన్ బశీసాలిమిం బెరిగి యా పద్మాస్య సద్మాస్యమం
దహంకంభీరిమఁ జొచ్చె హెచ్చిన యసూయాభావపర్యాప్తయై

రే నమృతాంశువెన్నెలలు తెల్పిన త్రొమ్మనఁ జిన్నియాసుల౯
మానిని వల్లి రేఁదొలిసమాగమమైన యనంతరంబునం
దూనిన సిగ్గు సెజ్జపయి నొత్తిలి మంచముకట్టె బల్లినా
నూని శయించ జబ్బగొని యూచిన పాయి విదల్చుకొంచును౯

శ్రమముగ నేడ్పులోనికి దిగ౯ దిగ కంటి యనుంగుబిడ్డ యా
కమలవిశాలలోచన ప్రొకాటపు వేనలిపూల చెండు వి
భ్రమమునఁ దూలి సెజ్జపయి రాలగ నూరుపుపుచ్చి యుగ్ర దే
హమున నురంబు రాచికొన నామె జగాచిబుకంబు నెత్తుచు౯

నెలఁత గుంట గుంట నీళ్ళు త్రావితి
గాదె నిన్ను వెదుకఁగాను వచ్చి
మెఱసినట్టిచోట మెఱవక మెఱసితి
మెలత వేయినైన మిన్నులందు

నీకై మానుషభావముం దితిఁగదే నీరేజపత్రేక్షణా
నీకై మానుషము౯ ద్యజించితిగదే నీరేజపత్రేక్షణా
నీకై బూని దురామయంపుజనుల౯ సేవించితి౯ వైదిక
నాకై సుంత యనుగ్రహింపఁగదవే నాళీకకేళీదృశా!

ఓ సుకుమారచారువికచోత్పలలోచన! దేవసేన స
న్యాసిని యాదినుండియును నా డొక నిత్యవహించి యామెఁ గై
సేసితి నీవము౯ సకలచేతము ప్రీతము నాకు నన్ను స
న్యాసముపుచ్చుకొమ్మనెదవా! మొగ మిట్టులఁ ద్రిప్పి వత్తువా

శ్రీ కుమారాభ్యుదయము

అనుచు బలవంతముగఁ ద్రిప్ప నభిముఖముగఁ
జాన తనతల పతిరొమ్ములోన దూర్చెఁ
బతియుఁ జక్కిలిగింతల పడతి జఘన
కక్ష భాగంబులన్ గలగలలు తెచ్చె

పరువడిఁ గొంతసేపటికి బ్రిశ్రియభావము మీఱఁగాఁ బర
స్వరమును వార లిద్దఱుఁ బ్రసంగము చేయుచు వల్లి యిట్లనెన్
దిరముగ మీ కుటుంబము యతివ్రజ మద్ది భయంబు నాకు నీ
చరణము లంటెదన్ బరవసంబున నన్నుఁ ద్యజించఁబోకు వే

అనిన స్వామి యిట్టు లనియె నోసీ! యాత్మ
నేను దేవసేన నైన విడువ
పడతి నిన్ను మేన వదలుదునే యంచుఁ
గౌగిలించుకొనియెఁ గమలనేత్రి

గంధర్వివోలె చెక్కలమీఁద నెగురుచు
దేవసేనానామతీర్థ మొకఁడు
భారతీయప్రజా వైరాగ్యభావంబు
పాలించుచుండ శోభాపయోధి
యసురసేనా మహాహంకార భావంబు
పటురఘుంకారమ్ము పారఁద్రోల.
కడఁగి పంచారించి కాలకంఠమహస్సు
[illegible]స్మసీనమున షడాస్యదీప్తి